క్లుప్తంగా

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు: ఏడీఏ



తనిఖీ చేస్తున్న ఏడీఏ పుణ్యవతి

వెల్దుర్తి(తూప్రాన్): నకిలీ ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కౌడిపల్లి ఏడీఏ పుణ్యవతి హెచ్చరించారు. కొన్ని ఫర్టిలైజర్ దుకాణాలను గురువారం ఆమె తనిఖీ చేశారు. రికార్డులు, స్టాక్ పరిశీలించారు. కొనుగోలుదారులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని ఆదేశించారు. పంట నూర్పిడి చేపట్టేవరకు రశీదులను భద్రంగా ఉంచుకోవాలని రైతులకు సూచించారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి: సీఐటీయూ



గేటు వద్ద వినతిపత్రం ఉంచుతున్న కార్మికులు

నర్సాపూర్: పంచాయితీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట కార్మికులతో ధర్నా నిర్వహించారు. అనంతరం గేటుకు వినతిపత్రాన్ని అంటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొమ్మిది నెలలుగా వేతనాలు అందక కార్మికులు అప్పుల పాలవుతున్నారని వాపోయారు. కార్మికులు బందేలి, సలీం, నర్సింహులు, మల్లేశం, పోచయ్య, లింగం, పెంటయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహం ఏర్పాటుకు స్థల పరిశీలన

వెల్దుర్తి(తూప్రాన్): కేజీబీవీ వసతిగృహం ఏర్పాటుకు మాసాయిపేటలో గర్ల్‌చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ సుకన్య గురువారం స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వెల్దుర్తి కేజీబీవీలోనే తాత్కాలికంగా అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు తెలిపారు. అక్కడ సరిపోదనే ఉద్దేశ్యంతో మాసాయిపేట ఉన్నత పాఠశాల ఆవరణలోని నాలుగు గదులను పరిశీలించినట్లు చెప్పారు.

ఆఫ్‌లైన్ విధానంలోనే బదిలీలు చేయండి

పాపన్నపేట(మెదక్): ఆఫ్‌లైన్ విధానంలోనే బదిలీలు చేపట్టాలని పీఆర్‌టీయూ మండల కార్యదర్శి పంతులు రాజు కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఇటీవల చేపట్టిన పదోన్నతులలో సాంకేతికపరమైన సమస్యలు తలెత్తాయని వాపోయారు. స్కూల్ అసిస్టెంట్‌తో పోల్చుకుంటే ఎస్జీటీలు ఎక్కువగా ఉంటారని, కాబట్టి వెబ్ కౌన్సెలింగ్ ద్వారా ఆప్షన్ ఇవ్వడం ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

వైభవంగా వార్షికోత్సవం



హోమంలో పాల్గొన్న భక్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కొత్తచెరువు తండాలో శ్రీజగదాంబ మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయ ద్వితీయ వార్షికోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముంగి దేవగిరి మహారాజ్ ఆధ్వర్యంలో అర్చకుడు కిషన్ మహారాజ్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ పద్మదుద్యానాయక్, విద్యుత్‌శాఖ ఏడీ దశరథ్, కిషన్, దేవిసింగ్, చంద్రనాయక్ పాల్గొన్నారు.

యూనిఫాంలు అందజేత



రామాయంపేట(మెదక్): విద్యార్థులకు యూనిఫాంలు అందజేస్తున్న అనిల్‌కుమార్

రామాయంపేట(మెదక్)/టేక్మాల్(మెదక్): స్థానిక హరిజనవాడలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం మున్సిపల్ కౌన్సిలర్ బొర్ర అనిల్‌కుమార్, హెచ్ఎం రవీందర్‌గౌడ్ యూనిఫాంలు అందజేశారు. కోఆప్షన్ సభ్యుడు అహ్మద్, ఉపాధ్యాయులు నాగేందర్, అపర్ణ, కవిత, ఏఎన్ఎంలు లక్ష్మి, స్వప్న, ఆశా వర్కర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు. అలాగే టేక్మా ల్ మండలం కుసంగి ఉన్నత పాఠశాలలో హెచ్ఎం విశ్వనాథం, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంగమేశ్వర్ విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ చేశారు. అంజయ్య, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్‌లో విద్యార్థినికి మాత్రలు వేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి



నర్సాపూర్ రూరల్: మందు వేస్తున్న బ్రహ్మాజీ



చిలప్‌చెడ్(నర్సాపూర్): మాత్రలు వేస్తున్న ఎంపీపీ వినోద, ఎంపీడీఓ ఆనంద్

నులిపురుగుల నివారణ తప్పనిసరి

- ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్/వెల్దుర్తి(తూప్రాన్)/శివ్వంపేట(నర్సాపూర్): పిల్లల్లో నులిపురుగుల నివారణకు కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆమె పలు మండలాల్లో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాల్లో పాల్గొన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత బాలికల పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు విద్యార్థులకు ఆమె ఆల్బెండజోల్ ట్యాబ్లెట్లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ కడుపులో చెడుచేసే బ్యాక్టీరియాను బయటకు పంపేందుకుగాను ప్రభుత్వం ట్యాబ్లెట్లను అందిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ విజయనిర్మల, రెడ్డిపల్లి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లు ఫౌజియా, రఘువరన్, జెడ్పీటీసీ బబియానాయక్, మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ నయిమొద్దీన్, బీఆర్ఎస్ నాయకులు శేఖర్, శివకుమార్, సత్యంగౌడ్, భిక్షపతి, శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, నాగరాజుగౌడ్, ఇన్‌చార్జి హెచ్ఎం ఆంజనేయులు, నోడల్ ఆఫీసర్ రమేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు. తూప్రాన్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీసాయి డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తహీనత నిర్మూలించడంతోపాటు ఎదుగుదలకు ఈ మాత్రలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం సర్కారు బడుల్లో వసతులు కల్పిస్తున్నాయని, ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, హెచ్ఎం సాంబయ్య, మండల వైద్యాధికారి సౌజన్య తదితరులు పాల్గొన్నారు. శివ్వంపేట మండల పరిధి గూడూర్‌లోని కస్తూర్బా బాలికల వసతిగృహంలో నివారణ మాత్రలు వేశారు. ఆరోగ్య తెలంగాణ చేయడంలో ప్రతిఒక్కరి భాగస్వామ్యం అవసరం అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, ఎంపీడీఓ నాగేశ్వర్‌గుప్తా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, నాయకులు యాదగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, వీరేశ్ తదితరులు ఉన్నారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

శివ్వంపేటలో పర్యటన ముగించుకుని వెల్దుర్తి వెళ్తుండగా పాంబండ గ్రామ శివారులో బైక్‌పై వస్తున్న దంపతులతోపాటు ఓ చిన్నారి అదుపు తప్పి కిందపడ్డారు. అది గుర్తించిన ఎమ్మెల్యే తన వాహనాన్ని ఆపి క్షతగాత్రులకు నీరుతాగించి ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు.

మందులు వేయించాలి
– జిల్లా శిశు సంక్షేమశాఖ అధికారి బ్రహ్మాజీ

నర్సాపూర్ రూరల్: పిల్లలకు నులిపురుగుల నివారణ మందులు తప్పక వేయించాలని జిల్లా శిశు సంక్షేమశాఖ అధికారి బ్రహ్మాజీ తల్లిదండ్రులకు సూచించారు. రెడ్డిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు వయసుకు తగ్గట్లు బరువు ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత, అంగన్‌వాడీ టీచర్ విమలత, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్)లో..

మండలంలోని నందిగామ, చల్మెడ, నిజాంపేట గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో హెచ్ఎంలు, గ్రామ కార్యదర్శి మొహమ్మద్ ఆరిఫ్ హుస్సేన్, ఏఎన్ఎం బాలమణి, అంజలి, ఆశా వర్కర్ బండారి లక్ష్మి, కొమ్మట బాలమణి, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

మాత్రల పంపిణీ

పెద్దశంకరంపేట(మెదక్): చిన్నపిల్లల్లో పౌష్టికాహార లోపం, రక్తహీనతకు కారణమయ్యే నులిపురుగులను నివారించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని 19 యేళ్లలోపు పిల్లలందరికీ తప్పకుండా నులిపురుగుల మాత్రలను వేయాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైద్యురాలు వేదశ్రీ, సీనియర్ నాయకులు సురేందర్‌రెడ్డి, మధు, నారాగౌడ్ సూచించారు. స్థానిక కస్తూర్బా విద్యాలయంలో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాణి, ఎంపీటీసీ వీణ సుభాష్‌గౌడ్, దాచ సంగమేశ్వర్, వైద్య సిబ్బంది సాయిలు, వెంకటేశం తదితరులున్నారు.

చేగుంట(తూప్రాన్)లో..

మండల కేంద్రమైన ఎస్టీ గురుకుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ నులిపురుగు నివారణ కోసం మాత్రలు వేసుకోవాలని సూచించారు. విద్యార్థినులకు ఆయన మాత్రలను వేశారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ అనిల్‌కుమార్, ఎంపీటీసీ వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నివారణ వారోత్సవాలు

మనోహరాబాద్(తూప్రాన్)/కొల్చారం(నర్సాపూర్): మనోహరాబాద్‌లో పీహెచ్‌సీ వైద్యులు వికాస్ ఆధ్వర్యంలో కూచారంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కాళ్ళకల్‌లో ఎంపీటీసీ లావణ్య పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, వైద్య అధికారులు పాల్గొన్నారు. అలాగే కొల్చారంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ మంజుల, వైద్యాధికారి రమేష్, రంగంపేట వైద్యాధికారి హర్షిత పాల్గొన్నారు.



శివ్వంపేట(నర్సాపూర్): బైక్‌పై నుంచి పడిన మహిళకు మంచినీరు అందజేస్తున్న ఎమ్మెల్యే



చేగుంట(తూప్రాన్): విద్యార్థినికి మాత్రలు వేస్తున్న ఎంపీపీ శ్రీనివాస్



టేక్మాల్‌లో మందులు వేస్తున్న ఎంపీపీ చింత స్వప్న తదితరులు



పెద్దశంకరంపేటలో..

నాణ్యమైన విత్తనాలే లక్ష్యం



తనిఖీ చేస్తున్న ఏఓ రాజ్ నారాయణ

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో ఇన్‌చార్జి మండల వ్యవసాయ అధికారి రాజనారాయణ పలు విత్తన సముదాయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే ఉద్దేశ్యంతో పలు దుకాణాల నుంచి విత్తన నమూనాలను సేకరించి పరీక్ష కోసం పంపిస్తున్నామన్నారు. డీలర్లు విత్తన నియంత్రణ చట్టానికి లోబడి వ్యాపారం నిర్వహించాలని, తప్పనిసరిగా విత్తన లైసెన్సును కలిగి ఉండాలని ఆదేశించారు. స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని, స్టాక్ బోర్డులను ప్రదర్శించాలని సూచించారు. కార్యక్రమంలో ఫర్టిలైజర్ యాజమానులు, రైతులు పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యల కోసం వినతి



వినతి పత్రం అందజేస్తున్న బీడీ కార్మికులు

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో తమ భూమి కబ్జాకు గురౌవుతోందని బీడీ కార్మికులు తహసీల్దార్ కార్యాలయంలో గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నెం.824లోని ఆరు ఎకరాల భూమి బీడీ కార్మికులందరూ కలిసి 35సంవత్సరాల క్రితం కొనుగోలు చేశామన్నారు. ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేయడంతో కొంత మంది నిర్మాణాలు చేసుకున్నామని, మిగిలిన స్థలాలను కొందరు ఆక్రమిస్తున్నారని వాపోయారు. కబ్జాదారులపై చర్యలు చేపట్టాలని కోరారు. తహసీల్దార్‌ను వివరణ కోరగా ఆర్ఐ, సర్వేయర్‌లను పంపించి వివరాలు సేకరిస్తామని, ఆ నివేదికను పైఅధికారులకు పంపిస్తామని చెప్పారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామన్నారు. బీడీ కార్మికులు కళావతి, కౌసల్య, లక్ష్మి, నాగలక్ష్మి, సిద్దవ్వ, రాజ్ బీ, కాసింబీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల శాతం పెంచాలి

- ఎంపీపీ స్వరూప



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న స్వరూప

వెల్దుర్తి(తూప్రాన్): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషిచేస్తోందని, పాఠశాలల్లో విద్యార్థుల శాతాన్ని గణనీయంగా పెంచాలని ఎంపీపీ స్వరూపరెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని శెట్టిపల్లికలాన్, రామాయిపల్లి, బండపోసాన్‌పల్లి గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం ఆమె తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సరుకుల నిల్వ, రికార్డుల్లో నమోదు మధ్య వ్యత్యాసం ఉండడంతో టీచర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్షయపాత్ర ద్వారా బండపోసాన్‌పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనం నాసిరకంగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ యాదగిరి, ఎంపీడీఓ విఘ్నేశ్వర్, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు మహేశ్‌రెడ్డి, నాయకులు మల్లేశం, నర్సింహారెడ్డి, వెంకటరెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

జీలుగతోనే నేల సారవంతం

- ఏఓ బాల్‌రెడ్డి

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఎదిగిన జీలుగను నేలలో కుళ్లబెట్టి, దున్నడంతో నేల సారవంతమవుతుందని మండల వ్యవసాయాధికారి బాల్‌రెడ్డి చెప్పారు. గురువారం ఆయన మండల పరిధిలోని శీలాంపల్లి, అజ్జమర్రి గ్రామాలలో జీలుగ సాగును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీలుగ మొక్క వేర్లు గాలిలోని నత్రజని గ్రహించి, వేర్ల వద్ద బుడిపెల రూపంలో నిల్వ ఉంచుతుందన్నారు. కుళ్లిన అనంతరం, పంటను దున్నడంతో నేలకు సహజ స్థితిలో నత్రజని లభిస్తుందని, దీంతో యూరియాను తగ్గించుకునే అవకాశం ఉంటుందని వివరించారు. జీలుగలో ఉండే పీచుపదార్థం నేలను గుల్లగా మార్చి సారవంతం చేస్తుందని, రైతులు తమ భూముల్లో ప్రధాన పంటవేసే ముందు జీలుగను తప్పనిసరిగా వేయాలని సూచించారు. ఆయన వెంట ఏఈఓ భూపాల్, రైతులు పాల్గొన్నారు.



శీలాంపల్లిలో పరిశీలిస్తున్న ఏఓ బాల్‌రెడ్డి

ఆరుతడి పంటలు వేయాలి

మనోహరాబాద్(తూప్రాన్): వాతావరణ పరిస్థితులను అనుసరించి రైతులు ఆరుతడి పంటలు వేసుకుంటే లాభాలబాట పడతారని మండల వ్యవసాయ అధికారి స్రవంతి సూచించారు. మండలంలోని కోనాయపల్లిలో పలువురి పొలాలను పరిశీలించారు. అనంతరం వాటి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఆమె వెంట ఏఈఓ నరేందర్, రైతులు ఉన్నారు.

కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు సన్మానం



కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను సన్మానిస్తున్న టీఎన్జీఓ నాయకులు

మెదక్ కలెక్టరేట్: టీఎన్జీఓ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్ మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆయన రచించిన గేయాన్ని ఆకలింపు చేసుకున్న విద్యార్థులు రెట్టింపు ఉత్సాహంతో బడిబాటవైపు పయనించారని ప్రశంసించారు. అందుకు ఉద్యోగుల పక్షాన కలెక్టర్‌కు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



మనోహరాబాద్(తూప్రాన్): పనికి వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి కథనం ప్రకారం.. అస్సాంకు చెందిన రాజు సైకియా పదేళ్లుగా దండుపల్లిలో భార్య రింకు సైకియాతో కలిసి నివాసం ఉంటున్నాడు. రంగాయపల్లి శివారులో గల మోడల్ సేఫ్టీగ్లాస్ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. గత 15న విధులకు వెళ్లిన రాజు సైకియా తిరిగి ఇంటికి రాలేదు. చుట్టు పక్కల వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో అతడి భార్య రింకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చిన్నశంకరంపేట(మెదక్): టి.మాందాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు నిర్వహిస్తున్నందున శుక్రవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సతీశ్‌బాబు తెలిపారు. టి.మాందాపూర్, మందాపూర్‌తండా, కొర్విపల్లితండా, గజగట్లపల్లి గ్రామాలలో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2వరకు విద్యుత్ ఉండదని తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

టేక్మాల్(మెదక్): మోడల్ స్కూల్ హాస్టల్లో ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎం పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ ప్రత్యేక అధికారి బాలమణి గురువారం తెలిపారు. అర్హతగల అభ్యర్థులు 24వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరింత సమాచారం కోసం కేజీబీవీని సంప్రదించాలని కోరారు.

పోచమ్మకు ఎమ్మెల్యే పూజలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రోహిత్

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని రుద్రారం గ్రామంలో పోచమ్మతల్లి బోనాల ఉత్సవాలలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పాల్గొన్నారు. గురువారం రాత్రి ఆయన అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అమ్మవారి దయతో అందరూ క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆయన వెంట శ్రీమన్‌రెడ్డి, సత్యనారాయణ, రాజిరెడ్డి, మనోజ్, సుధాకర్, రాజసింగ్, చందంపేట ఎంపీటీసీ శివకుమార్, లక్ష్మణ్, సిద్దిరాములు, నర్సింహులు, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే అభివృద్ధి



సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

- ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): అందరూ పార్టీలకు అతీతంగా, సమష్టిగా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఎంపీపీ జంగం శ్రీనివాస్ అధ్యక్షత నిర్వహించిన చివరి మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పూలమాలలు, శాలువాలతో సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ మండల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి నిధులు కేటాయిస్తానని, అమ్మ ఆదర్శపాఠశాలలో పనులు పూర్తిచేస్తామని చెప్పారు. ఎన్ఆర్‌జీఎస్ పనులపై గ్రామసభలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. మండలంలో మరో మూడు క్లస్టర్లను ఏర్పాటు చేయాలని, గ్యాస్, విద్యుత్ సబ్సిడీపై సమస్యలు రాకుండా చూడాలని, విద్యుత్ సబ్ ఇంజనీర్ శంకర్‌పై వచ్చిన ఫిర్యాదుల మేరకు మెమో ఇవ్వాలని చెప్పారు. అలాగే వ్యవసాయ పనులకు ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని, భగీరథ నీటి సరఫరా సక్రమంగా చేపట్టాలని సూచించారు. జూకల్, ముసాపేటలో శిథిలావస్థలో ఉన్న తాగునీటి ట్యాంకులను తొలగించాలని సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలను నాటారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీరమేశ్, ఎంపీడీఓ రఫీఖ్‌ఉన్నీసా, తహసీల్దార్ గ్రేస్‌బాయి, ఎంపీటీసీ సభ్యులు వీణ సుభాష్ గౌడ్, అనితావిఠల్, మానససురేష్ గౌడ్, ఎలిషమ్మ, రాజునాయక్, సురేందర్‌రెడ్డి, మధు, సత్యనారాయణ, నారాగౌడ్, ఆర్ఎస్.సంతోష్, రాములు, సంగమేశ్వర్, శ్రీను, గోవింద్‌రావు, పెరుమాండ్లు, సాయిలు తదితరులున్నారు.

ఎన్‌టీఏను తక్షణమే రద్దు చేయండి



నిరసన తెలుపుతున్న సీపీఎం నేతలు

మెదక్ కలెక్టరేట్: జాతీయ పరీక్షలను నిర్వహించడంలో ఎన్‌టీఏ, విద్యా మంత్రిత్వశాఖ వ్యవహరిస్తున్న బాధ్యతారాహిత్యాన్ని సీపీఎం ఖండిస్తోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం మండిపడ్డారు. హెడ్ పోస్టాఫీసు చౌరస్తాలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీట్‌లో పేపర్ లీక్, క్యూట్ పరీక్షలో పొరపాట్లు, ఇప్పుడు యూజీసీ నెట్-2024 పరీక్ష నిర్వహించడంలో వైఫల్యం కనిపిస్తుందన్నారు. తక్షణమే విద్యాశాఖ మంత్రి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నర్సమ్మ, బస్వరాజ్, సంతోష్, బాలమణి, సత్యం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థి సహాయం

పాపన్నపేట(మెదక్): స్థానిక ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థి డాక్టర్ మన్నె ఉపేందర్ సమకూర్చిన సామగ్రిని ఆయన ప్రతినిధి అందజేశారు. ఆయన ప్రస్తుతం అమెరికాలో క్యాన్సర్ సైంటిస్ట్‌గా పనిచేస్తున్నారు. చిన్నప్పుడు తాను చదివిన పాఠశాలకు ఫర్నిచర్, ఆర్వో ప్లాంట్ అలాగే విద్యార్థులకు బూట్లు, నోట్ పుస్తకాలు, పెన్నులు, బోధనా సామగ్రిని ఆయన ప్రతినిధి కైలాస్ రాజేశ్వర్ ద్వారా అందజేయించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి ప్రతాపరెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎంలు మహేశ్వర్, శ్రీనివాసరావు, చైర్మన్ భవాని, మాజీ చైర్మన్ దుర్గాగౌడ్, ఉపాధ్యాయులు సంగీత, జయవర్ధన్, నాగరాజు, కిషన్, అంజాగౌడ్, రాజు, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థికి సామగ్రిని అందజేస్తున్న రాజేశ్వర్

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి,
జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
కె. లక్ష్మణ్
9502735264